ఏఐవైఎఫ్ క్యాలెండరు ఆవిష్కరణ

విశాలాంధ్ర-పలాస : మండలం బ్రాహ్మణతరలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం అఖిల భారత యువజన సమైఖ్య క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు గోరు వాసుదేవరావు ప్రధానోపాధ్యాయులు కొర్ల వైకుంఠరావు, వ్యాయామ ఉపాధ్యాయులు చెల్లూరి పద్మలోచన్‌లకు క్యాలెండర్‌ను అందజేశారు. విద్య వైద్యం ఉపాధి అవకాశాల కోసం నిరంతరం పోరాటాలు చేస్తున్న అఖిల భారతీయ యువజన సమాఖ్య ప్రజలను చైతన్యవంతులు చేస్తున్నదని ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయులు వైకుంఠ రావు అన్నారు. పోరాటాలవైపు పోతున్న సంఘము అభివృద్ధి కోసం ఇలాంటి కార్యక్రమాలు చేయడం ద్వారా మరికొంత నూతన ఉత్తేజాన్ని నింపడం యువతను చైతన్యవంతం చేయడం ద్వారా మంచి ఆలోచనలవైపు నడిపించడానికి ఈ సంఘం ఉపయోగపడుతుందన్నారు.

ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుకు మద్ధతివ్వాలి

జెడీని కోరిన బార్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్ని సూర్యారావు

విశాలాంధ్ర-అరసవల్లి: జిల్లాలో పర్యటించిన మాజీ జాయింట్ డైరెక్టర్ లక్ష్మీనారాయణను బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఎన్ని సూర్యారావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ న్యాయవాదులకు గొడ్డలిపెట్టుగా మారిన ల్యాండ్ టైటలింగ్ యాక్ట్ రద్దుకు మద్దతులివ్వాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు అనేక పోరాటాలు చేపట్టిన విషయాన్ని జెడీ దృష్టికి తెచ్చారు. ఈయనతో పాటు బీసీ అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఆగూరు ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి చౌదరి లక్ష్మణరావు, సీనియర్ న్యాయవాది కిల్లి మార్కేండేయులు తదితరులు జెడీ లక్ష్మీనారాయణను కలిశారు.

కొత్తూరులో టీడీపీ జెండా పండగ

విశాలాంధ్ర-కొత్తూరు : అధిష్టానం పిలుపు మేరకు బుధవారం తెలుగుదేశం మండలం మాకువరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జెండా పండగను మాజీ ఎమ్మెల్యే పాతపట్నం నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి కలమట వెంకట రమణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించారు. టిడిపి కార్యకర్తలు ఇంటిపై పసుపు జెండాలను ఎగురవేశారు. రానున్న ఎన్నికల్లో దేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే కలమట అన్నారు. నాయకులు, కార్యకర్తలు ఈ 80 రోజులు పార్టీ కోసం శ్రామించాలన్నారు. కార్యక్రమంలో మాకువరం, కుద్దుగాం గ్రామ సర్పంచ్‌లు గార భాస్కరరావు, నెల్లి అచ్చుతరావు, పి.మోహనరావు, పి.భీమరాజు తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారికి ముక్కుపుడక అందజేత

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట గ్రామదేవత శ్రీశ్రీశ్రీ జలంత్రపోలమ్మ తల్లి ఆలయానికి సోంపేటకు చెందిన మల్లా యుగంధర్ 3గ్రాముల పుక్కుపుడకను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు వారికి, వారి కుటుంబాలకు అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడు ఉండాలని కోరారు.

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న పడ్డ గ్రామస్తులు



విశాలాంధ్ర-కవిటి : గడచిన 20 సంవత్స రాలుగా బెంతు ఒరియా సామాజిక వర్గానికి జరుగుతున్న అన్యాయానికి నిరసనగా కవిటి మండల కేంద్రంలో జరుగుతున్న రిలే నిరాహారదీక్షలో మెళియాపుట్టి మండలం పడ్డ గ్రామస్తులు పాల్గొన్నారు. బెంతు ఒరియాలకు కుల ధృవీకరణపత్రాలు జారీ చేయకపోవడం వల్ల విద్య, ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారని వాపోయారు. ప్రభుత్వం స్పందించి వెంటనే బెంతు ఒరియాలకు ఎస్టీ కులధృవీకరణపత్రాలు పునరుద్ధరించాలని రెవెన్యూ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో పడ్డ సర్పంచ్ రామచంద్ర మజ్జి, ఖగపి మజి&. బిరోసేన్ బిసాయి, తరణి మజ్జి, యువకులు పాల్గొన్నారు.

కామ్రేడ్ మన్మధరావు ఆశయాలు కొనసాగించాలి

సంతాప సభలో సీపీఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు మన్మధరావు ఆశయాలను కొనసాగించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి చాపర వెంకటరమణ అన్నారు. బుధవారం నిమ్మడ గ్రామంలో ఏర్పాటుచేసిన సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ విద్యార్థి, యువజన సంఘాలలో, భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఆయన కొనసాగారని, అనేక భూ పోరాటాలు చేసి పేదల ఇళ్ల స్థలాల కోసం ఎనలేని సేవలు ఆయన చేశారని, పార్టీ కోసం అంకితభావంతో పనిచేశారని అన్నారు. మన్మధరావు మరణం పార్టీకి తీరని లోటుని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి మొజాడా యుగంధర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కొన్న శ్రీనివాసరావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చిక్కాల గోవిందరావు, సిపిఐ పార్టీ నాయకులు నెయ్యల నారాయణరావు, సింహాద్రి భాస్కరరావు, అరుగుల రాము, గుంట కర్ణ వీరుడు, కృష్ణమూర్తి, నెయ్యల వెంకటరావు పెద్ద ఎత్తున పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సేవలు నిరుపమానం

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు ఘనంగా వీడ్కోలు పలికిన జెమ్స్ ఆసుప్రతి ఆర్ఎంఓ ప్రవీణ్‌కుమార్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: కలెక్టర్‌గా శ్రీకేష్ లాఠకర్ జిల్లాకు అందించిన సేవలు నిరుపమానమని జెమ్స్ ఆసుప్రతి ఆర్ఎంఓ ప్రవీణ్‌కుమార్ అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు ఆయన వీడ్కోలు పలుకుతూ కలెక్టర్ బంగ్లాలో బుధవారం పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ముఖ్యంగా కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి నిర్మాణం, ఉద్దానం రక్షిత మంచినీటి ప్రాజెక్టు, మూలపేట పోర్టు విషయంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. సమగ్ర భూ సమగ్ర సర్వే, ఉపాధి హామీ పథకం అమల్లో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశారని ప్రశంసించారు. నాడు-నేడు, గ్రామస్థాయి సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్లు నిర్మాణం, సచివాలయాలకు సోలార్ వెలుగులు, ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు తదితర వాటిలో సమర్థంగా, సమయస్ఫూర్తిగా వ్యవహరించారని కొనియాడారు. జిల్లాలో ప్రజల ఆరోగ్య పరిస్థితులపై ప్రత్యేక శ్రద్ధ వహించారని కొనియాడారు.

జాతీయ పోటీలకు అక్కా తమ్ముడు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : నగరంలో గల ఏపీహెచ్‌బీ కాలనీలో నివాసం ఉంటున్న జామి ఇక్షిత, జామి సాక్షిత్‌లు తైక్వాండోలో అదరగొట్టే ఆటతీరుతో ఆకట్టుకుంటున్నారు. జామి కిరణ్, స్రవంతి వీరి తల్లిదండ్రులు. ఇప్పటికే అనేక రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రాతినిధ్యం వహించి, పతకాలతో సత్తాచాటిన వీరిద్దరు మరోసారి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. వీరిద్దరు ఆంధ్రప్రదేశ్ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరి 20,21 తేదీలో నంద్యాల జిల్లాలో జరిగిన ఖేలో ఇండియా రాష్ట్రస్థాయి ఎంపిక పోటీల్లో బంగారు పతకాలు సాధించి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ పోటీలు ఫిబ్రవరి 7 నుంచి 9వ తేదీ వరకు పుదుచ్చేరి వేదికగా జరగనున్నాయి. వీరి రాణింపుపై తైక్వాండో జిల్లా సంఘ ప్రతినిధులు, కోచ్‌లు, తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఇక్షిత విశాఖలోని ఓ ప్రైవేటు పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. సాక్షిత్ శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు స్కూల్‌లో 6వ తరగతి చదువుతున్నాడు. శ్రీకాకుళం నగరం టౌన్ హాల్‌లో గల స్కూల్ ఆఫ్ తైక్వాండో కోచ్ మజ్జి గౌతమ్ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకుంటున్నారు.

దళితుల శ్మశానాలకు రహదారులు కల్పించాలి

విశాలాంధ్ర-టెక్కలి : స్వాతంత్ర్యం వచ్చి ఏడున్నర దశాబ్దాలు గడిచినా దళిత శ్మశాన వాటికలకు రహదారులు లేక ఇబ్బందులు పడుతున్నారని, అందువలన శ్మశానాలకు రహదారులు తక్షణమే కల్పించాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా సమితి డిమాండ్ చేసింది. బుధవారం టెక్కలి డి.హెచ్.పి.ఎస్. కార్యాలయంలో సమితి ముఖ్య కార్యకర్తలతో జిల్లా అధ్యక్షులు పాల పోలారావు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా దళిత వాడల్లో త్రాగు నీరు, మురుగు కాలువలు,సిమెంటు రోడ్లు,విద్యుత్ సౌకర్యాలు ఏర్పాటు చేసి,మెరుగు పరచాలని కోరారు. శ్మశాన వాటికలకు రహదారి సౌకర్యం, స్వర్గధామం (షెడ్లు) నిర్మించాలని, ఇళ్ళు లేని పేద దళితులకు జగనన్న కాలనీ ఇళ్ళు మంజూరు చేసి,ఇళ్ళ నిర్మాణానికి ఐదు లక్షలు రూపాయిలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం నిలిపి వేసిన 28 సంక్షేమ పథకాలు ద్వారా దళితుల ఆర్థికాభివృద్ధికి రుణాలు తక్షణమే మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు. దళితులకు ఇచ్చిన డి పట్టా భూములు అన్యాక్రాంతం కాకుండా సర్వే చేసి పి.ఓ.టి.యాక్ట్ నిబంధనలు మేరకు మరలా దళితులకు అప్పగించాలని డిమాండ్ చేశారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టుటకు పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో స్టేషన్ బెయిల్ రద్దు చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ పేదలు సాగు చేస్తున్న ప్రభుత్వ భూములకు డి పట్టాలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో సమాచార హక్కు చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు అనపాన షణ్ముఖ రావు, డి.హెచ్.పి.ఎస్.నాయకులు బమ్మిడి వేణు, అక్కురాడ శ్రీనివాసరావు, చిట్టి సింహాచలం, సామ.కృష్ణారావు, లోపింటి మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎంఎంయస్ స్కాలర్ షిప్‌కు కీర్తన ఎంపిక

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : ఈ మండలం దండుగోపాలపురము జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 8వ తరగతి విద్యార్థిని సీడి కీర్తన ఎన్ఎంఎంయస్ స్కాలర్ షిప్‌కు ఎ ం పి క ్ ర ం ు ు న ట ు ్ల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య తెలిపారు. విద్యార్థిని తండ్రి బృందావనం గ్రామానికి చెందిన సాధారణ ఆటోడ్రైవర్ అని తెలిపారు. ఎంపిక కావటంపట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోత చైతన్య ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. ఈ విద్యార్థినికి ప్రతీ సంవత్సరం 12000 రూపాయిలు చొప్పున ఇంటర్ వరకు 5 సంవత్సరములు ఉపకారవేతనము కేంద్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. దీనిని ఆదర్శంగా తీసుకొని మిగతా విద్యార్థులు కూడా చక్కగా చదువుకొని రాణించాలని విద్యార్థులను కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు తూట భాస్కరరావు, వీరభద్రరావు, లక్ష్మీకాంతం, తిరుపతిరావు ఆదికేశవరెడ్డి, లక్ష్మి, నాగేశ్వరరావు, పార్వతి, ఉమ, రాము, చిన్నారావు, మురళీధరరాజు, విజయలక్ష్మి, రవికుమార్, మార్కండేయులు, క్రిష్ణవేణి, రోజా పాల్గొన్నారు.

వైస్సార్సీపీ బూత్ కమిటీలు ఏర్పాటు : ఎమ్మెల్యే శాంతి

విశాలాంధ్ర-హిరమండలం/పాతపట్నం : సింహం లాంటి సైనికులను వైస్సార్సీపీ బూత్ కమిటీ సభ్యులను నియమించడం జరిగిందని పాతపట్నంలో మళ్ళీ మూడో సారి వైస్సార్సీపీ జెండా ఎగుర వేస్తుందని ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. బుధవారం పాతపట్నం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాతపట్నం నియోజక వర్గంలోని 5మాడలాల ముఖ్యనాయకులతో బూత్ కమిటీ నియామక సమావేశం ఎమ్మెల్యే శాంతి నిర్వహించారు,, ఈసందర్భంగా ఎమ్మెల్యే శాంతి మాట్లాడుతూ రానున్న మరో రెండు నెలల్లో జరుగు అసెంబ్లీ ఎన్నికల్లో పాతపట్నం ఎమ్మెల్యేగా రెడ్డి శాంతి గెలిస్తేనే సీఎంగా జగన్ మోహన్‌రెడ్డి మళ్ళీ సీఎం అవుతారని పాతపట్నం గడ్డ రెడ్డి శాంతి అడ్డా అని ఎమ్మెల్యే శాంతి కొనియాడారు. ఎక్కువ మెజారిటీతో గెలవాలంటే మనమందరం భాగస్వామ్యం కావాలని నాయకులు అన్నారు. నా భర్త క్రీ.శే. నాగభూషణరావు స్ఫూర్తితో రాజకీ యాల్లోకి వచ్చానని ఎమ్మెల్యే అన్నారు. నియోజకవర్గంలో 322 బూత్ కమిటీ లు ఉన్నాయని బూత్‌కి నలుగురు ను చొప్పున్న నియమించుకొని గెలుపే లక్ష్యంగా పనిచెయ్యాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ లు, సర్పంచ్‌లు, జడ్పీటీసీలు, సచివాలయం కన్వీనర్‌లు, వార్డు సభ్యులు, వైస్సార్సీపీ శ్రేణులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





ఒకే కుటుంబంలో విషం తాగిన నలుగురు

ఎనిమిదేళ్ల పాప మృతి... ముగ్గురు పరిస్థితి విషమం



విశాలాంధ్ర-రణస్థలం : మండలం జీరుపాలెం గ్రామంలో విషాదం నెలకొంది. ఒకే కుటుంబంలో నలుగురు పాయిజన్ సేవించడంతో అక్కడకక్కడే 9 ఎళ్ళ పాప మృతి చెందింది. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉంది. మృతి చెందిన పాప భవ్య (8) గుర్తించారు. విషయం తాగిన వారిలో ఇర్రి లక్ష్మీ(55), సంధ్య(29), రాజు(10) వీరి ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో శ్రీకాకుళం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనా స్థలానికి జెఆర్‌పురం పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

స్వర్గీయ గొలివె అప్పారావునాయుడు వర్ధంతి రోజున రక్తదానం ఓ స్ఫూర్తి

చలసాని శ్రీనివాస్, విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణ అభినందన

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్ : స్వర్గీయ గొలివె అప్పారావునాయుడు తృతీయ వర్ధంతి సందర్భంగా బుధవారం స్థానిక రెడ్ క్రాస్ రక్తనిధి కేంద్రంలో స్వర్గీయ అప్పారావునాయుడు కుమారుడు జిఎల్ఎల్ నర్సునాయుడు ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఏపీ ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చలసాని శ్రీనివాస్, విశ్రాంత సిబిఐ జాయింట్ డైరెక్టర్ వివి లక్ష్మీనారాయణలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదాన కార్యక్రమం తన తండ్రి వర్ధంతి రోజున నర్సు నాయుడు చేయడం అభినందనీయమని, రక్తం కొరతను అధిగమించేందుకు వర్ధంతి రోజున రక్తదానం చేయడం సమాజానికి ఓ స్ఫూర్తి అని పేర్కొన్నారు. తన తండ్రి తృతీయ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన రక్తదాన కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక హోదా విభజన హామీల సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులకు నర్సు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. రెడ్ క్రాస్ ప్రతినిధి విశ్రాంత డీఈవో బలివాడ మల్లేశ్వరరావు మాట్లాడుతూ స్వర్గీయ గొలివె అప్పారావు నాయుడు వర్ధంతి రోజున రక్తదానం కార్యక్రమం చేయడం అభినందనీయమని ఈసందర్భంగా నర్సు నాయుడును అభినందించారు. లైన్స్ క్లబ్ శ్రీకాకుళం సెంట్రల్ అధ్యక్షులు పొన్నాడ రవికుమార్, లైన్స్ క్లబ్ ప్రతినిధులు నటుకుల మోహన్, రెడ్ క్రాస్ ప్రతినిధులు చలసాని శ్రీనివాస్, విశ్రాంత సిబిఐ జేడీ లక్ష్మీనారాయణలకు శాలువాలతో సత్కరించారు, స్వచ్ఛందంగా రక్తదానం చేసిన పలువురు యువకులు, విద్యార్థులకు సాధన సమితి రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లు అభినందించారు, ఈ కార్యక్రమం లో పలువురు పట్టణ ప్రముఖులు, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో వ్యవసాయ రంగంపై దాడి పెరిగింది

ఏఐకేఎంఎస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంకల

విశాలాంధ్ర-పలాస : మోడీ పాలనలో వ్యవసాయ రంగం తీవ్రంగా సంక్షోభంలో కూరికిపోయిందని, కేంద్ర పాలన రైతులను కష్టాల కొలుములోకి మార్చిందని అఖిలభారత రైతుకూలీ సంఘం (ఏఐకేఎంఎస్) రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వంకల. మాధవరావు అన్నారు. బుధవారం పలాసలో సూది కొండ సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో 10వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ను ఆవిష్కరించారు. ఈ మహాసభలు విజయవంతం చేయాలని పలాస, వజ్రపు కొత్తూరు, మందస మండలాల్లో ప్రచారాలు నిర్వహించారు. రైతాంగ సమస్యలు పరిష్కారానికి రైతాంగం సంఘటిత ఉద్యమాలకు సిద్ధం కావాలని అఖిల భారత రైతు కూలీ సంఘం సమర శీల విప్లవ రైతు కూలీ ఉద్యమాలు నిర్మిస్తుందని, ఆదివాసీలు రైతు కూలీలు సంఘం నాయకత్వంలో లక్షలాది ఎకరాల భూములను స్వాధీనం చేసుకున్న చరిత్ర అఖిల భారత రైతుకూలి సంఘానికి ఉందని ఆయన తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా గురజాలలో 10వ మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షులు సవర బంగ్లా కుమార్, అరుణోదయ సాంస్కృతి సమైక్య జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు, ఐ ఎఫ్ టీ యు కార్మిక సంఘం నాయకులు పతివాడ షణ్ముఖరావు, బాలు తదితరులు పాల్గొన్నారు.

బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యం

- కులగణన యుద్ధ ప్రాతిపదికన జరగాలి
- ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకర్రావు

విశాలాంధ్ర-అరసవల్లి: బీసీలకు రాజ్యాధికారమే లక్ష్యంగా బీసీలంతా ఉద్యమించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకర్రావు పిలుపునిచ్చారు. నగరంలోని బీసీ సంక్షేమ కార్యాలయంలో విలేకరుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా శంకర్రావు మాట్లా డుతూ తమ సంఘం రాజకీయాలకు అతీతంగా పదేళ్లుగా బీసీల ఐక్యత, అభ్యున్నతి లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా తమ సంఘం పర్యటనలు నిర్వహిస్తూ బీసీల చైతన్యమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. బీసీలను అన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు గానే చూస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జనాభాలో 80శాతం ఉన్న ఎస్సీ, ఎస్టీ., బీసీ మైనార్టీలకు రాజ్యాధికారాన్ని రాజకీయ పార్టీలు దూరం చేస్తున్నా యని చెప్పారు. బీసీలు అంటే బ్యాక్వర్డ్ క్యాస్ట్ కాదు బ్యాక్ బోన్ అని ప్రసంగాలు గుప్పిస్తూ సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా అనగ దుక్కుతున్నారని తెలిపారు. ఆయా రాజకీయ పార్టీల్లో పదవులు ఇవ్వకుంటేనో లేకుంటే అవమానించబడితేనో బీసీలకు అన్యాయం అంటూ ప్రజాప్రతినిధులు గొంతెత్తుతున్నా రని ఇది సరికాదని అన్నారు. బీసీ సంఘాలకు, ప్రజా సంఘాలకు అన్యాయం జరిగితే ప్రజాప్రతిని కూడా అదే స్థాయిలో స్పందించాల్సిన అవసరం ఉందన్నారు. బిసి నాయకులంతా ఒక ఫ్రెండ్‌గా ఏర్పడి రాజ్యాధికారం సాధించే దిశగా ఏకతాటిపైకి వచ్చి పోరాటం సాగించాలని పిలుపునిచ్చారు. కులగణన చేయక పోవడం వల్లే బీసీలకు తీవ్ర అన్యాయం జరుగు తుందని, యుద్ధ ప్రాతిపదికన కులగణన సాగించా లన్నారు. త్వరలోనే తమ సంఘం కార్యాచరణ కూడా ప్రకటిస్తామని స్పష్టం చేశారు. ఉత్తరాంధ్ర గౌరవ అధ్యక్షులు కొమ్ము రమణమూర్తి మాట్లాడుతూ ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళం చివరి జిల్లా కావడంతో వెనుకబాటుకు గురవుతుందని ఈ జిల్లా నుంచి వలసలు అధికంగా ఉన్నాయని తెలిపారు. బీసీలకు రాజ్యాధికారం దిశగా అంతా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం తోనంగి వెంకన్న యాదవ్‌కు జనరల్ సెక్రెటరీగా, మైలపిల్లి నరసింహమూర్తికు ఉపాధ్యక్షులుగా నియమించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పైడి చంద్రావు చందు, జనరల్ సెక్రెటరీ తోనంగి వెంకన్న యాదవ్, ఉపాధ్యక్షులు మైలపిల్లి నరసింహమూర్తి, సెక్రెటరీ ఇప్పిలి మధుసూదనరావు, డి.సారథి, పాపారావు, దిలీప్ తాండ్ర, శ్రీనివాసరావు, పార్థసారథి, తిరుపతిరావు, పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎసీబీ వలలో జీఎస్‌టీవో అధికారి

రూ.లక్షతో పట్టుపడిన కిశోర్‌కుమార్

విశాలాంధ్ర-పలాస : కాశీబుగ్గ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయంలో జీఎస్‌టీవోగా పని చేస్తున్న ఎస్.కిశోర్‌కుమార్ ఎసిబి వలలో బుధవారం చిక్కారు. పలాసకు చెందిన జీడి వ్యాపారి ఇచ్చిన ఫిర్యాదుమేరకు ఎసిబి దాడులు చేశారు. ఎసిబి డిఎస్‌పి బి.వి.ఎస్.ఎస్. రమణమూర్తి కథనం మేరకు కాశీబుగ్గ జీఎస్‌టీవో ఎస్.కిశోర్‌కుమార్ గత రెండేళ్లుగా పలాసలో జీఎస్‌టీవో అధికారిగా పని చేస్తున్నారు. పలాసకు చెందిన జీడి వ్యాపారి తన వ్యాపారానికి సంబంధించిన వాణిజ్య పన్నుల శాఖ నుంచి రావాల్సిన 14 లక్షల రూపాయల కోసం రిటర్స్ ట్యాక్స్ సొమ్మును అందజేయాలని జీఎస్‌టీవోను సంప్రదించారు. మికేమీ డబ్బులు వస్తాయని, ప్రభుత్వానికి మీరే తిరిగి చెల్లించాల్సి ఉంటుందేమో చూడాల్సి ఉందని జీఎస్‌టీవో అధికారి కిశోర్‌కుమార్ అనడంతో దీనిపై వ్యాపారి పరిశీలన జరిపి తన సొమ్ము తనకు వచ్చేవిధంగా చూడాలని కోరడంతో తనకు లంచంగా లక్షా 50వేల రూపాయలు అందజేస్తే జీఎస్‌టీ రిటర్స్ సొమ్ము అందేలా చూస్తానని జీఎస్‌టీవో కిశోర్‌కుమార్ చెప్పారు. అయితే సదురు వ్యాపారి లంచం ఇవ్వడానికి ఇష్టపడక శ్రీకాకుళం అవినీతి నిరోధక శాఖాధికారులను సంప్రదించారు. దీనిపై దర్యాప్తు జరిపిన అవినీతి నిరోధక శాఖాధికారులు వస్తావాలుగా నిర్ధారించుకొని పక్కా ప్రణాళిక ప్రకారం బుధవారం జీఎస్‌టీ కార్యాలయంలో లక్ష రూపాయలు జీఎస్‌టీవో అధికారి కిశోర్‌కుమార్‌కు ఇస్తుండగా ఎసిబి అధికారులు దాడులు చేసి జీఎస్‌టీవో అధికారి కిశోర్‌కుమార్‌ని పట్టుకున్నామని తెలిపారు. కేసు నమోదు చేసి దస్త్రాలు పరిశీలిస్తున్నామని ఆయన తెలిపారు. జీఎస్‌టీవో కిశోర్‌కుమార్‌ను గురువారం విశాఖపట్నం ఎసిబి కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. దాడుల్లో ఎసిబి సి.ఐ ఎస్.వి.రమణ, ఎస్.ఐలు సత్యారావు, చిన్నంనాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

లేఅవుట్‌ను అసిస్టెంట్, సబ్ కలెక్టర్లు పరిశీలన

విశాలాంధ్ర-మెళియాపుట్టి: మెళియాపుట్టి మండలంలోని జగ్రిభద్ర, రామచంద్రా పురంలలో లేఅవుట్లను అసిస్టెంట్ కలెక్టర్ రాఘవేంద్ర మీనన్‌తో కలిసి టెక్కలి డివిజన్ సబ్ కలెక్టర్ నరూల్‌కుమార్ బుధవారం నాదు సందర్శించి పరిశీలించారు. అనంతరం వసుంధర సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసి సచివాలయం పరిధిలో గల ఎస్.పీ.ఈ ఇళ్ళ నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్శనలో వారితోపాటు స్థానిక తహశీల్దారు సరోజిని, ఆర్ఐ వైకుంఠరావు, సర్వేయర్, వీఆర్‌ఓలు తదితర సిబ్బందిలున్నారు.

మహిళా పక్షపాతి జగన్ : స్పీకర్ తమ్మినేని సీతారాం

విశాలాంధ్ర-ఆమదాలవలస : ఇచ్చిన మాటకు కట్టుబడి 4 దశల్లో స్వయం సహాయక సంఘాలకు ఋణమాఫీ పూర్తిచేసి మహిళా పక్షపాతిగా జగన్మోహనరెడ్డి సుస్థి రస్థానం సంపాదించు కున్నారని ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. బుదవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదా నంలో జరిగిన నియోజకవర్గ స్థాయి వైఎస్సార్ ఆసరా నిధుల విడుదల, పంపిణీ కార్య మంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో ఇచ్చిన హామీలను శతశాతం పూర్తి చేసిన ఏకైక ముఖ్యమంత్రిగా వై.ఎస్.జగన్మోహనరెడ్డి చరిత్ర సృష్టించారని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలకే కేటాయిస్తూ మహిళలకు తగిన గౌరవాన్ని కల్పించారని అన్నారు. ఇటువంటి ముఖ్య మంత్రిని ఓటుద్వారా నిలుపుకుని శాశ్వ తంగా నాయకునిగా కొనసాగించుకుని పేదలు బలపడాలని పిలుపునిచ్చారు. పాలనలో పారదర్శక విధానాలతో దేశానికే ఆదర్శవంతమైన పాలనను కొనసాగిస్తున్న జగన్మోహనరెడ్డి నాయకత్వాన్ని బలపర చాలని కోరారు. వైఎస్సార్ ఆసరాలో భాగంగా నాలుగో విడతలో రూ.30.74 కోట్ల నిధు లను విడుదల చేస్తున్నట్లు, నాలుగు విడ తల్లో మొత్తంగా రూ.122.95 కోట్ల నిధులను అందించినట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా జగన్మోహనరెడ్డి చిత్రపటానికి మహిళలతో కలిసి పాలాభిషేకం చేశారు. అనంతరం వైఎస్సార్ ఆసరా నిధుల నమూ నా చెక్కును మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని వెంకట శ్రీరామ చిరంజీవి నాగ్, డి.ఆర్.డి.ఏ పి.డి డి.విద్యాసాగర్, మెప్మా పి.డి ఎం.కిరణ్ కుమార్, కమిషనరు ఎం.రవిసుధాకర్, ఏ.ఈ కె.అప్పలనాయుడు, నియోజవర్గ పురపా లక, ఆమదాలవలస, పొందూరు, సరుబు జ్జిలి, బూర్జ మండలాల నాయకులు, ఎంపి డిఓలు, వెలుగు, మెప్మా ఏపీఎంలు, సి.సి లు, సి.ఓలు, ఆర్పీలు, సి.ఎఫ్‌లు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలు వెలికితీయడానికే ఆడుదాం ఆంధ్రా

- జాయింట్ కలెక్టర్ ఎం నవీన్
- ఘనంగా ప్రారంభమైన జిల్లా స్థాయి పోటీలు

విశాలాంధ్ర-శ్రీకాకుళం: మట్టిలో మాణిక్యాలను వెలికి తీయాలనే లక్ష్యం, ప్రతీ గ్రామంలోనూ వ్యాయామం ద్వారా ప్రతి మనిషి ఆరోగ్యానికి మేలు చేయాలనే సంకల్పం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంతో నెరవేరాయని, అంతర్జాతీయ క్రీడాకారులను వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్రా అని జాయింట్ కలెక్టర్ ఎం నవీన్ అన్నారు. నరసన్నపేట శాసనసభ్యులు, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్‌తో కలిసి కోడి రామ్మూర్తి స్టేడియంలో జిల్లాస్థాయి ఆడుదాం పోటీలను ఆయన ప్రారం భించారు. జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలో ప్రాతినిధ్యం వహించేలా ఆయా జట్లు ఉత్తమ ప్రతిభను కనబరచాలని ఆయన కోరారు. జిల్లాలోని 8 నియోజకవర్గాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ, బ్యాడ్మింటన్ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన సచివాలయం జట్లు నాలుగు రోజులపాటు జిల్లా కేంద్రంలో పోటీలలో పాల్గొని ఇక్కడి నుంచి విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరవు తాయని చెప్పారు. ఆరోగ్యం సరిగా ఉండాలంటే మన జీవితాల్లో క్రీడలు ఎంత అవసరం అని తెలియజెప్పడానికి ఆడుదాం ఆంధ్ర ఒక గొప్ప క్యాంపెయిన్‌గా ఉపయోగపడిందని అన్నారు. నరసన్నపేట శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో తమ ప్రభుత్వం క్రీడలకు పెద్ద ఎత్తున మద్దతు పలికిందని, జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడాకారులను తయారు చేయాలన్న లక్ష్యంతో ఆడుదాం ఆంధ్ర అనే గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టి దిగ్విజయంగా పోటీలు నిర్వహిస్తుందని అన్నారు. దశాబ్దాల క్రితం క్రీడాకారులు ఎలాంటి సౌకర్యాలు లేకుండా ఆటలు ఆడే వారిని గుర్తు చేసుకున్నారు. జగనన్న ప్రభుత్వం పూర్తిస్థాయిలో కిట్లను అందజేసి భోజన, వసతి సదుపాయాలు కూడా కల్పించి క్రీడాకారులకు ఎలాంటి లోటు లేకుండా చూస్తుందని వివరించారు. క్రీడల్లో ఉన్నత శిఖరాలను అధి రోహించాలని ఆయన ఆకాం క్షించారు. తొలుత ఆయా జట్లను పరిచయం చేసుకున్న జెసి నవీన్, ఎమ్మెల్యే కృష్ణదాస్ లు బెలూన్లను, పావురాలను ఎగరేసి, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించి పోటీలను ప్రారం భించారు. కృష్ణ దాస్, జెసి నవీన్ లు కాసేపు బ్యాటింగ్, వాలీబాల్ పోటీలను సర్వీస్ చేస్తూ ప్రారంభించారు. క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపి, రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే జిల్లా జట్లకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఓ శ్రీధర్, జిల్లా విద్యాశాఖ అధికారి కే. వెంకటేశ్వర్లు, సెట్ శ్రీ సీఈవో ప్రసాదరావు, శ్రీకాకుళం నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎన్.నారాయణరావు, కోచ్ మాధురి, ఒలింపిక్ అసోసియేషన్ ప్రతినిధులు సుందర రావు మాస్టారు, సాంబ మూర్తి, స్కూల్ గేమ్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రమణ, నెహ్రూ యువకేంద్రం కోఆర్డినేటర్ ఉజ్వల్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారులకు రాజ్యాధికారం కల్పించాలి

- మత్స్యకార ఎస్టీ సాధన సమితి అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: రాష్ట్రంలో, జిల్లాలో రెండో అతిపెద్ద సామాజిక వర్గమైన మత్స్యకారులకు రాజ్యాధికారం కల్పించే దిశగా ఆయా రాజకీయ పార్టీలు ఆలోచన చేయాలని మత్స్యకార ఎస్టీ సాధన సమితి అధ్యక్షులు చింతపల్లి సూర్యనారాయణ డిమాండ్ చేశారు. నగరంలోని కిమ్స్ ఆసుపత్రి రోడ్డులోని ఓ భవనంలో మంగళవారం మత్స్యకార సాధన సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ తమకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. రాష్ట్రంలో వ్యాప్తంగా 40 లక్షల మంది మత్స్యకారులు ఉన్నారని రిజర్వేషన్ల ప్రకారం 12 ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలని, రెండు మంత్రి పదవులు, ఒక ఎమ్మెల్సీ, రెండు జిల్లాపరిషత్ చైర్మన్లు, ఒక మేజర్ పదవులు కేటాయించాలని కోరారు. మత్స్యకార ఎస్టీ సాధన సమితి ఉపాధ్యక్షులు మైలపల్లి నర్సింహమూర్తి మాట్లాడుతూ గత పాలకులు తమ సామాజికవర్గాన్ని మోసగించి అధికారంలోకి వచ్చారన్నారు. ఎస్టీ జాబితాలో తమ సామాజిక వర్గాన్ని చేరుస్తామని మాట ఇచ్చి తప్పారని తెలిపారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో తమ సామాజిక వర్గానికి చెందిన దూడ భవానీ శంకర్‌కు మున్సిపల్ చైర్మన్ అవకాశం కల్పించారన్నారు. ఆ తర్వాత అధికారం చేపట్టిన ఏ పార్టీ కూడా తమకు రాజకీయాల్లో అవకాశం కల్పించలేదని ఆవేదన వ్యక్తంచేశారు. 2024 ఎన్నికల్లో తమ సామాజికవర్గానికి రాజ్యాధికారాన్ని సాధించే దిశగా న్యాయం చేయక పోతే రానున్న ఎన్నికల్లో ప్రచారం కోసం వచ్చే నాయకుల్ని తమ గ్రామాల్లో తిరగనివ్వబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో మత్స్యకార ఎస్టీ సాధన సమితి కో-కన్వీనర్ పోలీసు, ఇద్ది పాపయ్య మాస్టారు, జి గణేష్ కుమార్, కొండా సింహాచలం, కొమర మురళి, గణగళ్ల మూర్తి, కొమర రాంబాబు, గణగల్ల కొర్లయ్య. గోవింద మల్లేసు, సూరాడ లక్ష్మణరావులు పాల్గొన్నారు. సూరాడ లక్ష్మణరావు. పాల్గొన్నారు.

అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపా నుంచి టీడీపీలోకి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు సమక్షంలో కోటబొమ్మాళి టిడిపి కార్యాలయంలో పలువురు వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేశారు. వీరికి అచ్చెన్నాయుడు పార్టీ కండువ వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో టెక్కలి మండలం రాయివలస గ్రామాపంచాయతీకి చెందిన వైకాపా వార్డు మెంబర్ దాసరి రాము, నర్తు అమిస్ ఆయన అనుచర కుటుంబాలు అచ్చెన్నాయుడు సమక్షంలో టీడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే కోటబొమ్మాళి మండలం చీపుర్లపాడు పంచాయతీకి చెందిన వెలమల రాము అచ్చెన్నాయుడు సమక్షంలో వైకాపా నుంచి టిడిపిలో చేరారు. వీరితో అచ్చెన్నాయుడు మాట్లాడుతూ వైకాపా విధనాలు నచ్చక, చంద్రబాబు నాయుడు పాలన నచ్చి వైకాపా నాయకులు, కార్యకర్తలు టిడిపిలోకి వస్తున్నారని, ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేంతవరకు కష్టపడి పనిచేయాలని ఆయన కోరారు. మండలంలోగల గంగరాం, పెద్దసాన, రామేశ్వరం పంచాయతీలకు చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, సంతబొమ్మాళి మండలం తాళ్ళవలస పంచాయతీ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అచ్చెన్నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోయిన గోవిందరాజులు, మాజీ ఎంపీపీలు వెలమల విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, కొటబొమ్మాళి మండల పార్టీ అధ్యక్షుడు బోయిన గోవిందరాజులు, టెక్కలి మండల టిడిపి అధ్యక్షుడు బగాది శేషు, టిడిపి సీనియర్ నాయకులు ఎల్ఎల్ నాయుడు, గొండు లక్ష్మణరావు, బొద్దు రాము, సాసుమహంతి ఆనందరావు, రావాడ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థమైన సేవలకు సత్కారం : జిల్లా ఎస్పీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం : సుమారు 35ఏళ్ళు పోలీసు ఉద్యోగులు గా ప్రజలకు నిస్వార్థమైన సేవలు అందించిన వారికి సమాజంలో ఎప్పుడూ గౌరవం లభిస్తుందని జిల్లా ఎస్పీ జి ఆర్ రాధిక కొనియాడారు. బుధవారం పదవి విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్మాన సమావేశంలో పదవి విరమణ చేసిన ఎల్ బాలుడు సబ్ ఇన్స్పెక్టర్, రాంబాబు, బివి కృష్ణా ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ 35 ఏళ్ల సర్వీసులో అనేక ఒడిదుడుకులు, ఒత్తిడిలు ఎదుర్కొని అటు ఉద్యోగానికి ఇటు కుటుంబానికి సమాన తూకంగా వేసుకొని క్రమశిక్షణతో విధులు నిర్వర్తించడం అనేది చాలా గొప్ప విశేషమని ఎస్పీ తెలిపారు. ఉద్యోగ విరమణ అనంతరం లభించిన ప్రతి ప్రయోజనాన్ని, ప్రతి రూపాయిని ప్రణాళిక బద్ధంగా ఖర్చుచేసి ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. మీరు పోలీస్ డిపార్ట్మెంట్ కు చేసిన సేవలను ప్రత్యేకంగా కొనియాడారు. హృదయపూర్వక పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. పదవి విరమణ పొందిన తర్వాత డిపార్ట్మెంట్ పరంగా ఏ అవసరం ఉన్నా సరే స్వయంగా వచ్చి నన్ను నేరుగా కలవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు అదనపు ఎస్పీలు జె.తిప్పే స్వామి, టి.పి. విటలేశ్వర్, ఏ.ఓ సి హెచ్ గోపినాథ్, డి.ఎస్.పి కె.యస్ నివాసన్., ఆర్.ఐ.లు సురేష్, ఉమా మహేశ్వర రావు, కె నర్సింగరావు, పోలీస్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు కె .రాధాకృష్ణ, కిల్లి అప్పన్న,భుజంగరావు, కృష్ణ నాయుడు, జగదాంబ, సిబ్బంది పాల్గొన్నారు.

వైకాపా అరాచక పాలనలో ప్రజల అవస్థలు

టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : వైకాపా అరాచక పాలనలో ప్రజలు అవస్థలు పడుతున్నారని రాష్ట్ర టీడీపీ అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. మండలం తిలారు పంచాయతీ గవిరమ్మపేట, రేగులపాడు పంచాయతీ పేటపాడు, ఎత్తురాళ్లపాడు పంచాయతీ పంతుల పేట, ఎత్తురాళ్లపాడు గ్రామాల్లో ఆయన పర్యటించి బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు ఐదేళ్ళ జగన్ పాలనలో అన్నివర్గాలవారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీసీలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. అందుకే టీడీపీ, జనసేన ప్రభుత్వం ఏర్పాటు కాగానే బీసీలకు రక్షణ చట్టాన్ని తీసుకొస్తామన్న హామీని గుర్తుచేసారు. గ్రామంలో సమస్యలు తిష్టవేసి కూర్చున్నా పట్టించుకోని పరిస్థితుల్లో స్థానిక వైకాపా నాయకులు ఉన్నారని ఆరోపించారు. స్థానిక వైకాపా నాయకుల ఆగడాలు ఎక్కువయ్యాయని నియోజకవర్గ ప్రజలంతా జగన్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు సిద్దంగా ఉన్నారన్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో అభివృద్ధికి 20 ఏళ్ల వెనుక పడ్డామని, టీడీపీ, జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిష్కరిస్తామని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కింజరాపు హరివరప్రసాద్, బోయిన రమేష్, వెలమల కామేశ్వరావు, విజయలక్ష్మి, తర్ర రామక్రిష్ణ, పూజారి శైలజ, గొండు లక్ష్మణరావు, కర్రి అప్పారావు, నంబాళ శ్రీనివాస్, బాదాన రమణమ్మ, సాసుమంతు ఆనందరావు, జనసేన టెక్కలి నియోజకవర్గ నాయకుడు పల్లి కోటేశ్వరరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షుడు పాగోటి అనిల్‌కుమార్, టిడిపి నాయకులు కొర్రాయి రాములు, కోనారి సింహాచలం, సంపతిరావు రమేష్, నాగరాజు, తవిటి రాజు తదితరులు పాల్గొన్నారు.

జీడికి గిట్టుబాటు ధర కల్పించాలి

విశాలాంధ్ర-పలాస : ఉద్దాన ప్రాంత రైతులు జీడిపై ఆధార పడి జీవనం సాగిస్తున్నారని, జీడికి గిట్టుబాటు ధర కల్పించాలని జిల్లా రైతాంగ సమస్యల సాధన కమిటీ అధ్యక్షులు మామిడి మాధవరావు కోరారు. బుధవారం మండలంలోని బొడ్డపాడు గ్రామంలో రాజకీయ పార్టీ నాయకులను ప్రశ్నించే కార్యక్రమంలో భాగంగా అటుగా పర్యటిస్తున్న టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీషాకు వివిధ సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీడిపిక్కల బస్తా (80కేజీల)కు 16వేల రూపాయలు గిట్టుబాటు ధర కల్పించి ఆర్‌బికెల ద్వారా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. పలాస ప్రాంతంలో జీడి, కొబ్బరి బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. తిత్లీ తుఫాన్‌లో నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు. వంశధార జలాలను ఇచ్ఛాపురం వరకు పొడిగించి ఆ ప్రాంత రైతులకు సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ నెల 5వ తేదీన పలాస, ఇచ్ఛాపురం ప్రాంతాల్లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పర్యటనల్లో జీడి, కొబ్బరి రైతుల సమస్యలను విన్నవించుకునేందుకు అవకాశం కల్పించాలని, ఆయనతో తమ సమస్యలు పరిష్కారమయ్యే దిశగా హామీ ఇప్పించాలని శిరీషాను కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో కిక్కర ఢిల్లీరావు, తామాడ తిలోచనరావు, దాసరి శ్రీరాములు, మద్దిల ధర్మారావు, వడ్డి సింహాద్రి, రాజాం గుణవంతు, రైతులు పాల్గొన్నారు.

జనసేన-టీడీపీ మేనిఫెస్టోపై అవగాహన

విశాలాంధ్ర -జలుమూరు/సారవకోట: మండలం గుమ్మపాడు పంచాయతీలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం బుధవారం మండల టీడీపీ అధ్యక్షులు కె.వెంకటరమణ నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన-టీడీపీ ఉమ్మడి మినీ మేనిఫెస్టోపై ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శిమ్మ భాస్కర్, గోటివాడ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పలాస చేరుకున్న పీవీఆర్ పాదయాత్ర

సంఘీభావం తెలిపిన పలాస తెలగ సంఘం నాయకులు

విశాలాంధ్ర-పలాస : తెలగ కులస్తులను బి.సిలో చేర్చాలనే ప్రధాన డిమాండ్‌తో ఇచ్ఛాపురంలో పాదయాత్ర ప్రారంభించిన పల్లంట్ల వెంకటరామారావు (పివిఆర్) ఇచ్ఛాపురం నుంచి పాయకరావు పేట వరకు నిర్వహిస్తున్న పాదయాత్ర బుధవారం సాయంత్రానికి పలాస చేరుకుంది. కోసంగిపురం జంక్షన్ వద్ద పలాసకు చెందిన తెలగ సంఘ నాయకులు అక్కడికి చేరుకొని ఆయనకు సంఘీభావం తెలిపి పలాస తోడ్కొని వచ్చారు. పివిఆర్ గురువారం ఉదయం 9.30 గంటలకు పాదయాత్రను టికెఆర్ కళ్యాణ మండపం నుంచి ప్రారంభించి మూడురోడ్ల జంక్షన్ మీదుగా వైఎస్ఆర్ స్కేర్స్ వద్దకు చేరుకొని కులస్తులను ఉద్దేశించి ప్రసంగిస్తారు. అనంతరం శ్రీనివాసలాడ్జి మీదుగా పలాస ఇందిరాచౌక్, జూనియర్ కళాశాల మీదుగా పాదయాత్రను కొనసాగిస్తారు. పివిఆర్‌తో పాటు పాదయాత్రలో విజయకుమార్, శ్రీనివాసరావు, అల్లాడ శ్రీనివాసరావు, లింగం సూర్యనారాయణ, లింగం సత్యన్నారాయణలు చేపట్టగా వీరిని పలాసకు చెందిన తెలగ సంఘ నాయకులు శీలం రూప్‌సుందర్, బల్ల శ్రీనివాసరావు, వేణు, ప్రతాప్, గోవింద్, రమేష్, పుట్టా లోకనాథం, అంది రాము, జి.శ్రీనివాసరావు, నందమూరి గిరిలు స్వాగతం పలికారు.

ఈవీఎం గోడౌన్లను కలెక్టర్ తనిఖీ

విశాలాంధ్ర-శ్రీకాకుళం: జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీల్లో భాగంగా బుధవారం సాయంత్రం ఆయన ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను క్షుణ్ణంగా పరిశీలించారు. గోడౌన్ లో రక్షణ వలయాన్ని, జిల్లాలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల సమక్షంలో పరిశీలించి భద్రతా చర్యలను గురించి సమీక్ష చేశారు. ఈవీఎంలను భద్రపరిచిన తీరు పట్ల సంతృప్తిని వ్యక్తం చేసి పర్యవేక్షణ రిజిస్టర్ ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎం గణపతిరావు, ఎన్నికల సెల్ సూపరింటెండెంట్ ప్రకాష్ రావు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

అక్కున చేర్చుకున్న ఫౌండేషన్

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : నిరుపేదరాలు కూతిరిని పెంచలేని దైన్యాన్ని తెలుసుకున్న సీతయ్య ఫౌండేషన్ సభ్యులు బుధవారం ఇక్కడకు చేరుకుని పేద బాలికను అక్కున్న చేర్చుకున్నారు. పట్టణంలో సత్యసాయిబాబా మందిరం వద్ద తలదాచుకుని, ఇళ్ళలో పనులు చేసుకుంటూ జీవిస్తున్న ఉషాదాసుకు 5వ తరగతి చదువుతున్న కుమార్తె రోషిణిదాసు ఉంది. తనకు వచ్చే తక్కువ ఆదాయంతో కూతుర్ని పెంచుకోలేక అవస్థ పడుతున్న విషయం జనసేన పార్టీ ఇన్‌ఛార్జి దాసరి రాజు ఫౌండేషన్‌కు తెలపడంతో ఫౌండేషన్ ఎమ్డీ జి.రమేష్, దుర్గాశి మాధవరావు, బాగ మన్మథ రావులు బాలికను తమతోపాటు తీసుకెళ్ళారు. బాలిక చదువుతోపాటు పోషణ అంతా తాము చూసుకుంటామని తల్లికి భరోసా ఇచ్చారు.

చోరీకి గురైన దేవుని వస్తువులు

విశాలాంధ్ర-పోలాకి: స్థానిక పోలాకి తహసిల్దార్ కార్యాలయం పరిధిలో గల శ్రీలక్ష్మీ గణపతి ఆలయం లో దేవుని వస్తువులు చోరీకి గురైనయ.బుధవారం రాత్రి చోరీ జరిగినట్లు స్థానికులు తెలిపారు. జరిగిన సంఘటనపై స్థానికులు మాట్లాడుతూ మంగళవారం రాత్రి ఆలయ పూజారి జాడ కూర్మారావు ఆలయములో తాళం వేసుకుని వెళ్ళినట్లు, బుధవారం ఉదయం 5 గంటలకు గుడి తెరిచేందుకు వచ్చి చూసే సరికి ప్రదాన ద్వారం తలుపు తాళలు, గర్భగుడి తాళలు వగులగొట్టి పడి ఉన్నాయని చెప్పారు. గుడిలో ఉన్న హుండి తో పాటు బంగారు, వెండి వస్తువులు, సిసి కెమెరా యొక్క విసిఆర్ బాక్స్ దొంగలించినట్లు పూజారి తెలిపారు. ఈసంఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేశారు. గతంలో కూడా వెదుల్లవలస ఆలయంలో చోరీ జరిగినట్లు స్థానికులు గుర్తుచేస్తున్నారు.

గోపాలమిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలి

విశాలాంధ్ర-కోటబొమ్మాళి : పశు సంవర్ధకశాఖలో విధులు నిర్వహిస్తున్న గోపాల మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు, టెక్కలి శాసన సభ్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకు కోటబొమ్మాళి టిడిపి కార్యాలయంలో గోపాల మిత్రలు వినతి పత్రం అందజేసి కోరారు. పశుసంవర్ధకశాఖలో చాలా కాలంగా గోపాల మిత్రలుగా పాడి రైతులకు సేవలు అందిస్తున్నామని, కానీ మా ఉద్యోగానికి భద్రతలేదని, గోపాల మిత్రలకు ఉద్యోగ భద్రత కల్పించే విధంగా తెలుగుదేశం పార్టీ మెనిఫేస్టోలో పెట్టాలని అచ్చెన్నాయుడుకు కోరారు. దీనికి అచ్చెన్నాయుడు స్పందించి మా పార్టీ అధినేత చంద్రబాబుతో మాట్లాడి మీకు న్యాయం చేస్తానని గోపాల మిత్రలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్రలు కర్రి అప్పల నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

రుణాలు రెన్యూవల్ చేసుకోవాలి

పీఏసీఎస్ అధ్యక్షులు బాడాన మురళి

విశాలాంధ్ర - కోటబొమ్మాళి : మండలంలోని కోటబొమ్మాళి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం పరిధిలో పంట రుణాలు తీసుకున్న రైతులంతా ఫిబ్రవరి నెలాఖరులోగా ఏడు శాతం వడ్డీతో చెల్లించి రెన్యూవల్ చేసుకోవాలని పీఏసీఎస్ అధ్యక్షులు బాడాన మురళి తెలిపారు. బుధవారం మండల కేంద్రంలో ఉన్న పీఏసీఎస్ కార్యా లయంలో ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ రుణం తీసుకున్న రైతులు పీఏసీఎస్ సిబ్బందికి సహకరించి రెన్యూవల్ చేసుకోవాలని కోరారు. వడ్డీతో పాటు రైతుకు సంబందించిన వన్‌బి, ఆధార్ కార్డు జిరాక్స్ కాఫీలను అందివ్వాలన్నారు. ఫిబవరిలో చెల్లించకుంటే అధిక వడ్డీతో రుణం మొత్తం చెల్లించాల్సి వస్తుందని, ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రుణాలు రెన్యూవల్ చేసు కోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో సీఈవో మెండ సత్యన్నారయణ, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా చైర్మన్ బల్ల వివాహా వార్షికోత్సవం

విశాలాంధ్ర-పలాస : పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు, ఉషా రాణి వివాహ వార్షికోత్సవ వేడుకలను బుధవారం మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ టి నాగేంద్ర కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది సమక్షంలో కేక్ కట్ చేశారు. అనంతరం చైర్మన్ కు సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సునీల్ కుమార్, టిపిఓ అప్పలరాజు, మున్సిపల్ మేనేజర్ అప్పలస్వామి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అలాగే మున్సిపాలిటీలో ఉన్న కౌన్సిలర్లు, వైసీపీ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నీలకంఠాపురంలో టీడీపీ జెండా పండగ

విశాలాంధ్ర-కొత్తూరు : మండలం నీలకంఠాపురం గ్రామంలో టీడీపీ జెండా పండగ జరిగింది. టిడిపి నాయుకులు గ్రామ సర్పంచ్ కొండాన రమణమ్మ ప్రతినిధి కొండాన రామకృష్ణ గ్రామంలో పసువు జెండా ను ఎగురవేశారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ విజయం ఖాయం అని అన్నారు. వైసీపీ హవాలో కూడా తమ గ్రామంలో టీడీపీ మద్దతు అభ్యర్థిగా నిలబడి ఎదిరించి పంచాయితీ లో తెలుగుదేశం విజయం సాదించింది అని అన్నారు పాతపట్నం. నియోజిక వర్గం లో ఈ సారి టీడీపీ విజయం తథ్యమని అన్నారు.

రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోంది

పలాస నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు పి.ఎం.జె.బాబు

విశాలాంధ్ర-కాశీబుగ్గ : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతుందని పలాస నియోజకవర్గం టీడీపీ పరిశీలకులు పి.ఎం.జె బాబు ఆరోపించారు. బుధవారం కాశీబుగ్గ పలాస ప్రాంతాల్లో టీడీపీ ముఖ్య నాయకులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహనరెడ్డి అధికారం చేపట్టినప్పటి నుంచి రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ నాయకులపై విపరీతంగా దాడులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో జగన్మోహనరెడ్డి, పలాస నియోజకవర్గం మంత్రి డా.సీదిరి అప్పలరాజు భూ కబ్జాలకు పాల్పడుతున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలకు పథకాలను అందిస్తున్నామని చెబుతూ ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెడుతున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో టీడీపీ గెలుపు తథ్యమన్నారు. అందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అరాచకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వానికి, వైసీపీ నాయకులకు ఎవరికి భయపడాల్సిన అవసరం లేదన్నారు. ప్రజలకు సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి చేయాలన్న సదుద్దేశంతో చంద్రబాబునాయుడు 70ఏళ్ల వయస్సులో కూడా శ్రమిస్తున్నారని, ఈ విషయం టీడీపీ నాయకులు, ప్రజలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు, టీడీపీ బి.సి సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడగల కామేశ్వరరావు, గురిటి సూర్యనారాయణ, గాలి క్రిష్ణారావు, టంకాల రవిశంకర్ గుప్తా, సవర రాంబాబు, బడ్డ నాగరాజు, సప్ప నవీన్, యవ్వారి మోహనరావు, అంబటి క్రిష్ణమూర్తి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్యాస్‌ను ప్రభుత్వమే సరఫరా చేయాలి

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం నిర్వహణకు ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఎన్.గణపతి డిమాండ్ చేశారు. పలాస ఎంఇవో కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులు తమ సమస్యలు పరిష్కరించాలంటూ బుధవారం ధర్నా చేపట్టారు. అనంతరం ఎంఇవో సి.హెచ్. శ్రీనివాసరావు, ఎంఇవో-2 సత్యంలకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెను చార్జీలకు 20 రూపాయలు చెల్లించాలన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్రలో అధికారంలోకి వస్తే పదివేల రూపాయలు వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చారని, తక్షణమే అమలు చేయాలని, ప్రతి నెల 5వ తేదీలోగా వేతనాలు, బిల్లులు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలని, మధ్యాహ్న భోజన పథకం అమలకు కనీసం మౌలిక సదుపాయాలు కల్పించాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని కోరారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, పథకాన్ని ప్రైవేటు సంస్థలకు అప్పగించ రాదని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు అగ్నిప్రమాదానికి గురైన వారిని నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అలాగే సెలవులు, మెటర్నిటి సదుపాయంతో పాటు ఏడాదికి రెండు జతల యూనిఫాం అందజేయాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.భూదేవి, బి.శకుంతల, పుణ్యావతి, పి.సావిత్రి, మహాలక్ష్మీ, పద్మ, రూపావతి, రంభాలు పాల్గొన్నారు.

అక్షయ సేవా సమితి సేవలు మరువలేనివి : సర్పంచ్ రాములమ్మ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి : అక్షయ సేవా సమితి సేవలు మరువలేనివని సంతబొమ్మాళి మండలం, జగన్నాథపురం పంచాయతీ సర్పంచ్ జోగి రాములమ్మ అన్నారు. బుధవారం కుశాలపురం గ్రామానికి చెందిన అక్షయ సేవా సమితి సభ్యులు జగన్నాథపురం లో గల కుటుంబాలకు నిత్యవసర వస్తువులు సర్పంచ్ చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటువంటి మత్స్యకార గ్రామంలో నిరుపేదలను గుర్తించి, నిత్యవసర సరుకులు పంపిణీ చేసే ఆలోచన పాలతలగాం ఎంపీటీసీ జె ఎస్ రాజు, మరియు సంఘ సభ్యులకు ఆమె అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మధు తమ సంస్థ ద్వారా ప్రతినెల జిల్లాలో ఉన్న ప్రతి మండలంలో సంఘ సభ్యులతో వెళ్లి నిరుపేదలకు నిత్యవసరస్తులు పంపిణీ చేస్తామని తెలిపారు. వై లోకేశ్వరరావు, ఎల్ రామారావు, సంస్థ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, అనిల్ కుమార్, కార్యదర్శులు సతీష్, పద్మభూషణ్ సాయి, బాలాజీ, ట్రెజరర్ ఉమామహేశ్వర్ రెడ్డి, సభ్యులు గోపాలరావు, బ్రహ్మాజీ, సురేష్ కుమార్, పి. శేషు, హిమశేఖర్, మణికుమార్, గౌరీశంకర్, నాగరాజు, శ్రీను, గణపతి రావు, భవానిశంకర్, అనిల్, బి.జై ప్రసాద్, అప్పలనాయుడు, పుక్కళ్ల లక్ష్మణరావు, రామారావు పాల్గొన్నారు.

ఉద్యోగికి చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

విశాలాంధ్ర-పలాస : ప్రభుత్వ ఉద్యోగి తన వృత్తి కాలంలో చేసిన సేవలే గుర్తింపు నిస్తాయని పలాస ఆర్డిఓ భరత్ నాయక్ అన్నారు.బుధవారం పలాస ఆర్డీవో కార్యాలయంలో పనిచేస్తున్న డిప్యూటీ తహశీల్దార్ డి లక్ష్మి నారాయణ పదవి విరమణ చేసిన సందర్భంగా ఆయనకు ఆర్డీవో భరత్ నాయక్ తోపాటు తోటి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగి కి బదిలీలు, ఉద్యోగ విరమణ సాధారణమన్నారు. ఉద్యోగి ప్రజలకు చేసిన సేవలే తీపి గుర్తులుగా మిగిలిపోతాయన్నారు. లక్ష్మి నారాయణ తన విశ్రాంత జీవితాన్ని ప్రశాంతంగా గడపాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం ఎఓ పి.బాల, పలాస వజ్రపుకొత్తూరు మందస మండలాల తహశీల్దార్లు ఎల్ మధుసూదనరావు, అప్పలస్వామి, బి.పాపారావు, పైల వెంకటేశ్వరరావు, వాయిలపల్లి గిరి, రెవిన్యూ అసోసియేషన్ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ తప్పదు... చేసిన సేవలే గుర్తింపు

విశాలాంధ్ర-హిరమండలం : ప్రభుత్వ ఉద్యోగికి 62 సంత్సరాలు అయినచో పదవి విరమణ తప్పదని సర్వీస్ లో ఉన్నప్పుడు చేసిన మంచి సేవలే గుర్తింపు నిస్తాయని ఎంపీపీ తూలుగు మేనకా, తిరుపతి రావు మాస్టర్ లు అన్నారు. బుధవారం మండలం లోని కళ్ళట గ్రామం లోని ఓ కళ్యాణ్ మండపంలో మండల విద్యా శాఖాధికారి 2 తూలుగు షణ్ముఖ్ రావు దంపతులకు ఉద్యోగవిరమణ కార్యక్రమంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు, ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుచూ చాలా మంచి వ్యక్తి నా తమ్ముడు షణ్ముఖరావు ఎన్నో ఇబ్బందులు పడి మండలవిద్యా శాఖాది కారి స్థాయి కి వచ్చాడని, నా తమ్ముడు కుటుంబం కూడా ఆర్థికంగా అభివృద్ధి చెందిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కిలారి రాంబాబు, ఉపాధ్యాయులు, విశ్రాంతి ఎం ఈఓ ఎం వెంకట్ రమణ, మండల వైస్సార్సీపీ అధ్యక్షులు మీసాల రామకృష్ణ, పిఎసిఎస్ అధ్యక్షులు ఎవి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా విజయవంతం చేయండి : ఏపీటీఎఫ్

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: రాష్ట్రంలో మున్సిపల్ ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని, బదిలీలు- పదోన్నతులు తక్షణం కల్పించాలని, పిఎఫ్ సమస్యను వెంటనే పరిష్కరించాలని, ఎమ్ ఇఓ,డిప్యూటీఈఓపోస్టులు మంజూరు చేయాలని, నూతన మున్సిపల్ పాఠశాలలు జనాభాకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం 1వ తేదీన ఉదయం 10గంటల నుండి శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ధర్నాను ఉపాధ్యాయులంతా తప్పక హాజరై విజయవంతం చేయాలని ఏపిటిఎఫ్ శ్రీకాకుళం జిల్లాశాఖ అధ్యక్షులు మజ్జి మదన్మోహన్, ప్రధాన కార్యదర్శి బి. సుభాష్‌బాబు, ఒక ప్రకటనలో కోరారు. జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి ఉపాధ్యాయులు ధర్నా విజయం చేయడానికి తరలిరావాలని పిలుపునిచ్చారు. ప్రకటన విడుదల చేసిన వారిలో కార్యదర్శులు చావలి శ్రీనివాస్, దాసరి రామ్మోహన్ రావు, వి. నవీన్. కుమార్ మరియు రాష్ట్ర కౌన్సిలర్ సదాశివుని శంకరరావు ఉన్నారు.

437 మందికి వైద్య పరీక్షలు

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : బుధవారం స్థానిక మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ ఆధ్వర్యంలో రత్తకన్న సచివాలయం పరిధిలో ఆరోగ్య సురక్ష కార్యక్రమం చేపట్టారు. డాక్టర్లు ఎం. అఖిల్ మనోహర్, బి. శ్రీకన్య, సి. హెచ్. ప్రమీల, కె. సాయిమనోజ్ ఆర్. శ్రీనులు స్థానిక వైద్య ఆరోగ్య సిబ్బంది సహాయంతో శిబిరానికి వచ్చిన వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు. మొత్తం 437మందికి పరీక్షలు నిర్వహించి, వైద్యుల సూచనలు సలహాలతోపాటు ఔషదాలను అందించినట్లు కమీషనర్ తెలిపారు.

రివిట్ ఆర్కిటెక్చర్పై ఐతమ్ విద్యార్థులకు శిక్షణ

విశాలాంధ్ర-టెక్కలి : టెక్కలి ఆదిత్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ ఇంజినీరింగ్ కళాశాల బిటెక్ సివిల్ ఇంజినీరింగ్ ద్వితీయ ఏడాదికి చెందిన 132 మంది విద్యార్థులకు ఈనెల 22 నుండి ఫిబ్రవరి 3వరకు 'రివిట్ ఆర్కిటెక్చర్'పై ఐతమ్ సిఎంస్ ఎక్సెలెన్స్ ల్యాబ్లో శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్టు కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు బుదవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. డ్రాయింగ్ ఆఫ్ బిల్డింగ్ ప్లాన్ ఇన్ రివిట్ ఆర్కిటెక్చర్, ప్రొజెక్షన్ ఆఫ్ ప్లాన్స్ అండ్ ఎలివేషన్స్, త్రీడి మోడలింగ్ ఆఫ్ రెసిడెన్షియల్ అండ్ డ్వెల్లింగ్ హోర్డ్, కెమేరా వ్యూ అండ్ వాక్ త్రూ విత్ రివిట్ వెర్షన్, అసైనింగ్ ఆఫ్ వేరియస్ కాంపోనెంట్స్ టు త్రీడి ప్లాన్స్, మెటీరియల్ ఎస్టిమేషన్ అండ్ షెడ్యూలింగ్ ఆఫ్ కాంపోనెంట్స్ అనే అంశాలపై ప్రత్యేక శిక్షణ పొందిన బి.దాలి నాయుడు విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్టు డైరెక్టర్ పేర్కొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.ఎస్. శ్రీనివాసరావు, సివిల్ హెచ్ఓ డి డాక్టర్ పి.దినకర్, ఎపిఎస్ఎస్ఎడిసి స్పాక్ డాక్టర్ వి.అశోక్ కుమార్, సివిల్ విభాగ కో-ఆర్డినేటర్ బి. షన్ముఖరావు, సిఎంస్ సెక్షన్ కో-ఆర్డినేటర్ కె.బి. అనూషలు ఈ శిక్షణా తరగతులను పర్యవేక్షిస్తున్నారని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.వి. నాగేశ్వరరావు తెలిపారు.

స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఎంపీడీవో

విశాలాంధ్ర-జలుమూరు : ప్రతి ఉద్యోగికి తాను పనిచేసిన సమయంలో అందించిన సేవలతోనే తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపీపీ వాన గోపి అన్నారు. జలుమూరులోని ఎంపీడీవో కార్యాలయంలో స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన ఎంపీడీవో ఎల్.వి అప్పారావును ప్రజాప్రతినిధులు, అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. తమ శేష జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో సాగేలా ఆయనకు ఆ భగవంతుడు అనుగ్రహించాలని ఆకాంక్షించారు.

అభివృద్ధికి ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకునే వ్యవహరిస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. బుధవారం 6వ వార్డు పరిధి పొందర వీధిలో ఎం.పి నిధులతో నిర్మాణం జరుపనున్న సామాజిక భవనం కోసం భూమి పూజలో పాల్గొన్నారు. వార్డు ఇన్ఛార్జి కొర్రాయి ధర్మరాజు ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పలువురు కౌన్సిలర్లతో కలిసి పాల్గొన్నారు. శంఖుస్థాపన అనంతరం ఎమ్మెల్యేను దుశ్శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రజలకు ఉపయోగపడులు చేయడం ద్వారా వాటిని శాశ్వతంగా వినియోగించుకోగల్గుతారని, అన్ని వర్గాల ప్రజలు ఇప్పటి పాలకులతో విసుగు చెందారని, రాబోయే రోజుల్లో రాష్ట్రంలో ఖచ్చితంగా తెలుగుదేశం అధికారంలోకి రావడం, రాష్ట్రమంతా విస్తృతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నారాయణ బెహరా, పత్రి తవిటయ్య, కాళ్ళ దిలీప్, ఆశి లీలారాణి, పట్టణ పార్టీ కార్యదర్శి నందిక జానకిరావు, రాష్ట్ర కార్యదర్శి సాలిన డిల్లీ, కార్యనిర్వాహక కార్యదర్శి బత్తిన క్రిష్ణయ్య, జిల్లా మైనార్టీ విభాగం ఉపాధ్యక్షుడు ఎమ్డీ జిలానీ, రెడ్డిక సాధికార సమితి కన్వీనర్ కొంచా శంకర్; ఆశి చిరంజీవులు, సాడి సహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలతోనే గట్టెక్కించిన బడ్జెట్



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : స్థానిక మున్సిపల్ కమీషనర్ ఎన్.రమేష్ సమన్వయంతో ఛైయిర్పర్సన్ పిలక రాజలక్ష్మి ఆధ్యక్షతన బుధవారం మున్సిపల్ వార్షిక బడ్జెట్ సమావేశాన్ని నిర్వహించారు. 2023-2024 సవరణ మరియు 2024-2025 అంచనాల బడ్జెట్ను అభ్యంతరాల నడుమ గట్టెక్కించేసారు. మున్సిపాలిటీకి రావల్సిన అదాయాల ప్రస్తావన తగ్గించి హెచ్చు ఖర్చులతో కూడిన ప్రతిపాదనలు నష్టం కల్గిస్తాయని వైస్ ఛైయిర్పర్సన్ లాబాల స్వర్ణమణి సమావేశంలో ప్రస్తావించారు. 2023-2024 వార్షిక ఖాతాలోని అంత్య నిల్వ రూ॥1702.73లక్షల ఆధారంగా వంద శాతం వసూళ్ళపై 90%వరకూ వసూళ్లు రావచ్చనే అంచాలతో బడ్జెట్ లెక్కలు తయారు చేసారు. 2023-2024మూలధన రాబడి 1967.36లక్షల ప్రారంభ నిల్వతో కలిపి రూ॥3438.83లక్షలు రాబడి, ఖర్చు రూ॥1726.10లక్షలు చూపుతు రూ॥1702.73లక్షల మిగులుగా చూపించారు. అదే ప్రారంభ నిల్వతో 2024-2025 రాబడి రూ॥2103.58లక్షలు, సాధారణ మూలధన ఖర్చు రూ॥1992.15లక్షలు పోగా రూ॥1804.16లక్షల ముగింపు నిల్వగా పేర్కొన్నారు. అయితే పట్టణ ప్రణాళికా విభాగం, మార్కెట్ గుత్తలు, షాపు రూమ్ల అద్దెల రెన్యూవల్ తదితర ప్రధాన ఆదాయ మార్గాలకు సంబంధించి ఏ విధమైన హెచ్చింపు రాబడులు చూపకపోగా, మున్సిపాలిటీకి చెందిన నాలువు వాహనాలకు 32లక్షల రూపాయల ఆయిల్ ఖర్చుతో పాటు మున్సిపల్ కమీషనర్ కారు వినియోగం కోసం భారీగా ఖర్చు చూపిన వైనంపై స్వర్ణమణి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసారు. సమావేశపు అభ్యంతరాలు పరిశీలించి తగిన మార్పులను సభ్యులకు తెలియజేస్తామని ఛైయిర్పర్సన్ తెలిపారు.

విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగహన అవసరం

సీఐ వేణుగోపాల్



విశాలాంధ్ర-కొత్తూరు: స్థానిక వెంకట సాయి డిగ్రీ, జూనియర్ కళాశాలల్లో ఫోక్సో చట్టం పై అవగాహన సమావేశం. సీఐ వేణుగోపాల్ నిర్వహించారు. చిన్నారులపై వేధింపులు, అకృత్యాలు, లైంగిక దాడులకు, సంబంచి న ఫొక్స్ చట్టంపై విద్యార్థుల కొత్తూరు సీఐ వేణుగోపాల్ అవగాహన కల్పించారు. ఈ చట్టం పరిధిలోకి వచ్చే నేరాలను శిక్షలను వివరించారు. విద్యార్థులకు చట్టాలుపై కనిసా ప్రాథమిక అవగాహన అవసరం అని సీఐ వేణుగోపాల్ అన్నారు. కొందరు విద్యార్థులు లేవనెత్తిన సందేహాలను ఆయన నివృత్తి చేశారు.

'స్పర్శ' పక్షోత్సవాల అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-జలుమూరు/సారవకోట: మండలం బొంతు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని జమచక్రం మండల ప్రాథమిక పాఠశాలలో బుధవారం "స్పర్శ" పక్షోత్సవాల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిడిమి సచివాలయ వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొని చర్మ వ్యాధులపై అవగాహన కల్పించారు. స్పర్శ కార్యక్రమానికి సంబంధించిన ప్రతిజ్ఞ చేయించారు. పాఠశాల ఉపాధ్యాయులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మంచి సమాజాన్ని అందించడం ఒక ఉపాధ్యాయునికే సాధ్యం

విశాలాంధ్ర-మెళియాపుట్టి: ఆధునిక పోకడలతో ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో అప్పుడు, ఇప్పుడు, ఎప్పుడూ మంచి సమాజాన్ని అందించడం ఒక ఉపాధ్యాయునికే సాధ్యమని ఏపీటీఎఫ్ అధ్యక్షులు కామేశ్వరరావు అన్నారు. మెళియాపుట్టి మండలంలో గల, ముకుందపురం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బుధవారం నాడు పదవీ విరమణ పొందిన ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు కోర్ల కృష్ణమూర్తి వారికి సన్మానించి, అభినందనలు తెలియజేశారు. ఎపిటీఫ్ అధ్యక్షులు కామేశ్వరావు అధ్యక్షతన జరిగిన ప్రధానోపాధ్యాయ పదవీ విరమణ కార్యక్రమానికి సంబంధించి పలువురు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 40 సంవత్సరాలు సుదీర్ఘ సేవలు చేస్తూ, ఎంతో మంది విద్యాకుసుమాలకు విజ్ఞానాన్ని పంచుతూ,నిరంతరం వృత్తికి అంకితమయ్యారని, అలాగే ఉపాధ్యాయుల సంక్షేమానికి సైతం ఆయన సేవలను అందించారని, వృత్తి పట్ల అంకితభావం, సమయ పాలనతో అధికారుల, గ్రామస్థులు వద్ద ప్రసంశలు పొందారని సన్మాన గ్రహీత కృష్ణమూర్తి మాస్టారుని పలువులు ప్రశంసిస్తూనే, భవిష్యత్తు కాలంలో తన శేషజీవితం కూడా ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, కృష్ణమూర్తి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు సుకయ్య, రాజమోహనరావులతో పాటు ఉపాధ్యాయులు బి. ఢిల్లేశ్వరరావు, పూర్ణచంద్రరావు, రవికుమార్, ధర్మారావు, సురేంద్రపండా, అనిల్, రామారావు, గోపాల్, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విజయభారతి, తేజావతి, వెంకటరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

స్వయంశక్తి సంఘాలకు ఊరట

విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మున్సిపల్ కమీషనర్ ఎన్. రమేష్ అధ్యక్షతన మెప్మా సమన్వయంతో స్థానిక సురంగిరాజా ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో బుధవారం మహిళా సంఘాలతో ఆసరా సంబరాల కార్యక్రమాన్ని నిర్వహించారు. నియోజకవర్గ ఇన్ఛార్జిగా నియమితురాలైన తర్వాత మొదటిసారిగా జెడ్పీ ఛైయిర్పర్సన్ పిరియా విజయ స్థానికంగా మహిళా సంఘాలతో నిర్వహించిన భారీ సభలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జెడ్పీ ఛైయిర్పర్సన్ పిరియా విజయ గత పాలక పక్షమే లక్ష్యంగా ప్రసంగించారు. గత పాలకులు ఋణాలు మాఫీ చేస్తామని మాట చెప్పి చేయకపోగా, అక్టోబర్ 2016 నుండి సున్నావడ్డీ పథకాన్ని సైతం రద్దు చేయడంతో అప్పులు తడిసిమోపుడయ్యాయని అన్నారు. సుమారు రూ. 3036 కోట్ల వడ్డీని మహిళా సంఘాల సభ్యుల బ్యాంకులకు అపరాధ వడ్డీ రూపేణ చెల్లించాల్సిన దుస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేసారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా చితికిపోయిన దాదాపు 7.98 లక్షలు స్వయం సహాయక సంఘల్లోని సుమారు 79.94 లక్షల మంది సభ్యులకు ఉరటానిస్తూ నిధులు విడుదల చేసారని అన్నారు. 2019 నాటికీ ఎస్.ఎల్.బి.సి తుది జాభిత ప్రకారం ఉన్న రూ॥25,571 కోట్ల ఋణాన్ని తామే ఇస్తామని మేనిఫెస్టోలో ఇచ్చిన మాట నేలబెట్టుకుంటూ ఇప్పటికి 3 విడతల్లో రూ॥19,176 కోట్ల ఆర్థిక సహాయాన్ని అందించి ప్రభుత్వం ఘనత సాధించిందని వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సుగ్గు ప్రేమ కుమార్, పల్లంటి మధుమూర్తి, ఎమ్పీపి బోర పుష్ప, జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ ఛైయిర్పర్సన్ లాభాల స్వర్ణమణి, రాష్ట్ర రెడ్డిక కార్పోరేషన్ ఛైర్మన్ దుక్క లోకేశ్వర రావు, టౌన్ పార్టీ అధ్యక్షులు బలివాడ ప్రకాష్ పట్నాయక్, పట్టణ మండల జే.సి.ఎస్. సాలిన డిల్లీ, ఆశి పురుషోత్తం, యలమంచి నీలయ్యా, కారంగి మోహన్ రావు, ఉప్పాడ రాజు, కాళ్ళ దేవరాజ్, నీలాపు డిల్లి, చాట్ల తిరుపతి, పిలక విజయ భాస్కర్, కాళ్ళ సత్యం, చిడిపోతు జగన్, అధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, వై.ఎస్.ఆర్.సి.పి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సేవలు మరువలేనివి

- కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ ఘనంగా వీడ్కోలు పలికిన కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్

విశాలాంధ్ర-అరసవల్లి: కలెక్టర్గా శ్రీకేష్ లాఠకర్ జిల్లా ప్రజల గుండెల్లో సుస్థిరమైన ప్రేమాభిమానాలను చూరగొన్నారని కళింగ వైశ్య, భేరి వైశ్య కార్పొరేషన్ చైర్మన్ అంధవరపు సూరిబాబు అన్నారు. బదిలీపై వెళ్తున్న జిల్లా కలెక్టర్ కు ఆయన వీడ్కోలు పలుకుతూ కలెక్టర్ బంగ్లాలో బుధవారం పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆదర్శ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా రెండున్నర ఏళ్లకు పైగా జిల్లాలో సేవలందించి ప్రభుత్వ అత్యంత ప్రాధాన్యత అంశాలైన నవరత్నాల పథకాలు అమలు చేయడంలోనూ, జిల్లాలో చేపట్టిన కీలక ప్రాజెక్టులు కార్యరూపం దాల్చడంలో ప్రత్యేక శ్రద్ధ వహించారన్నారు. ముఖ్యంగా కిడ్నీ రీసెర్చ్ ఆస్పత్రి నిర్మాణం, ఉద్దానం రక్షిత మంచినీటి ప్రాజెక్టు, మూలపేట పోర్టు విషయంలో ప్రత్యేక చొరవ చూపారన్నారు. సమగ్ర భూ సమగ్ర సర్వే, ఉపాధి హామీ పథకం అమల్లో రాష్ట్రంలో జిల్లా మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేశారని ప్రశంసించారు. ఉద్దానం కిడ్నీ బాధితులకు డయాలసిస్ సేవలు తదితర వాటిలో సమర్థంగా, సమయస్ఫూర్తిగా వ్యవహరించారని కొనియాడారు. ఐఏఎస్గా ఉన్నత స్థానంలో ఎక్కడ పనిచేసినా జిల్లాపై ఇవే ప్రేమాభిమానాలు కురిపించాలని సూరిబాబు కోరారు. జిల్లాలో పనిచేసిన కలెక్టర్లంతా రాష్ట్ర స్థాయిలో చీఫ్ సెక్రటరీలుగా ఉన్నతమైన హోదాల్లో ఉన్నారని మీరు కూడా ఆ స్థాయికి చేరుకోవాలని సూరిబాబు ఆకాంక్షించారు.

ఘనంగా సుదర్శన యాగం



విశాలాంధ్ర-ఇచ్ఛాపురం : మండలంలో తేలుకుంచి గ్రామంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి ఆధ్వర్యంలో సుదర్శన యాగం, తీర్థగోష్టిని గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జీయర్ స్వామి యాగన్ని నిర్వహించి. దైవోపాసనతోనే ముక్తి సాధ్యమని తెలిపారు. గ్రామ సర్పంచ్ పాతిర్ల రాజశేఖర్ పర్యవేక్షణలో చేపట్టిన కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్, జెడ్పీ ఛైయిర్పర్సన్ పిరియా విజయ, ఎమ్పీపి బోర పుష్ప. జెడ్పీటీసి ఉప్పాడ నారాయణమ్మతో పాటు పలువురు పాల్గొని స్వామి ఉపదేశాలు విని, ఆశీర్వచనాలు పొందారు.